ప్రజాశక్తి

మంగళవారం 23 ఏప్రిల్ 2024 8 పేజీలు



కర్నూలు

నంద్యాల

నామినేషన్ పత్రాలను అందజేస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం అభ్యర్థి నామినేషన్

- భారీ ర్యాలీతో ఎరుపెక్కిన నగరం

ఎన్నికల పోరు ప్రారంభమైన నేపథ్యంలో ప్రజాస్వామ్య 'సమరానికి సై' అంటూ సిపిఎం పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయ్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. కర్నూలు నగరంలోని కల్లూరు ఇందిరమ్మ కట్ట వద్ద ఆయన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, ఓబులు, రాంభూపాల్, సిపిఐ రాష్ట్ర నాయకులు జగన్నాథంలతో కలిసి అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వార్త 4,5,8లో

నంద్యాల 19.. కర్నూలు 26...

- పదో తరగతి ఫలితాలు విడుదల - నంద్యాల జిల్లాలో 85.62 శాతం ఉత్తీర్ణత

- కర్నూలు జిల్లాలో 62.47 శాతం ఉత్తీర్ణత

ప్రజాశకి-కర్నూలు ప్రతినిధి/కలెక్టరేట్/నంద్యాల కలెక్టరేట్

పదో తరగతి ఫలితాల్లో నంద్యాల 19వ స్థానంలో, కర్నూలు 26వ స్థానంలో నిలిచింది. నంద్యాల జిల్లాలో 85.62 శాతం, కర్నూలు జిల్లాలో 62.47 శాతం ఉత్తీర్ణత నమోదైంది....

పది ఫలితాల్లో కర్నూలు జిల్లాలో 62.47 శాతం ఉత్తీర్ణత శాతంగా నమోదయింది. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ పాఠశాల మాత్రం టెన్త్ ఫలితాల్లో రాష్ట్రంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో అగ్రస్థానంలో నిలిచింది. ఏడాది టెన్త్ పరీక్షలకు 30,802 మంది విద్యార్థులు హాజరు కాగా 19,242 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలురు 9313 మంది ఉత్తీర్ణుల కాగా57.22 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 9929 మంది ఉత్తీర్ణులు కాగా 68.35 శాతం ఉత్తీర్ణత శాతం నమోదయింది. గతేడాది 60.58 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు కాగా ఏడాది 62.47 శాతం నమోదు కావడం జరిగింది. గతేడాది ఇప్పటికీ రెండు శాతం ఉత్తీర్ణత శాతం పెరిగింది. కర్నూలు జిల్లా టాపర్లుగా కర్నూల్‌లోని కేశవరెడ్డి పాఠశాలకు చెందిన సాయి స్వతేజ్ 597, ఆదోనిలోని కిడ్డీస్ ఉన్నత పాఠశాలకు చెందిన హర్షవర్ధన్ 597, కర్నూల్‌లోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన హారిక 596, వాసవి ప్రియ 596, కర్నూల్‌లోని కేశవరెడ్డి పాఠశాలకు చెందిన భావన 596 ప్రశాంత్ 596 మార్కులు సాధించారు. కర్నూలు జిల్లాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు దాదాపుగా 28 పాఠశాలలు ఉన్నాయి. జిల్లాలో ఐదు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. అందులో కర్నూల్ లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ పాఠశాల విద్యార్థి హుమేర ఇక్బాల్ 593, ఆదోని మున్సిపల్ పాఠశాలకు చెందిన విద్యార్థి ధనుంజయ్ 590, ఎమ్మిగనూరులోని వీడేకల్ కు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అజయ్ 594, ఆదోనిలోని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థిని హరిప్రియ 591, అదే పాఠశాలకు చెందిన త్రివేణి 593 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలలో టాపర్లుగా నిలిచారు.

597 మార్కులు సాధించిన కర్నూలు కేశవరెడ్డి విద్యార్థి స్వతేజ్

597 మార్కులు సాధించిన ఆదోని కిడ్డీస్ పాఠశాల విద్యార్థి హర్షవర్ధన్

పది పరీక్షా ఫలితాల్లో నంద్యాల జిల్లా ఏపీలో 19 వ స్థానాన్ని ఆక్రమించింది.. గత సంవత్సరం తో పోల్చితే ఈ సారి ఫలితాలు మెరుగ్గానే వచ్చాయి.. గత ఏడాది 63.39 శాతం ఉత్తీర్ణత సాధిస్తే ఈ ఏడాది 85.62 శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో బాలురు 12,028, బాలికలు 11,504 మంది మొత్తం 23,787 మంది విద్యార్థులు పరీక్షా రాయగా 10,216 ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 88.24 శాతం ఉత్తీర్ణత సాధించి మరోసారి బాలురు పైన అధికృత సాధించారు. గత ఏడాది తో పోల్చుకుంటే ఈ ఏడాది 25.23 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఏపీలో 96.37 శాతం సాధించి పార్వతీపురం మన్యం జిల్లా మొదటి స్థానంలో నిలవగా నంద్యాల జిల్లా 19 వ స్థానంలో నిలిచింది.

కర్నూలు జిల్లాలో ఉత్తీర్ణత శాతాలు ఇలా...

యాజమాన్యం	ఉత్తీర్ణత శాతం
రెసిడెన్షియల్	97.58
బీసీ వెల్ఫేర్	95.28
ప్రైవేట్	90.38
సోషల్ వెల్ఫేర్	83.7
మోడల్ స్కూల్స్	74.79
కేజీబీవీ	59.2
మున్సిపాలిటీ	52.76
జిల్లా పరిషత్	44.23
ఎయిడెడ్	42.44

కెజిబివిల్లో 89.4 శాతం ఉత్తీర్ణత...

నంద్యాల జిల్లాలోని 27 కే జి బి వి లలో ను విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు.జిల్లా వ్యాప్తంగా 967 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 867 మంది పాసై 89.4 శాతం ఉత్తీర్ణత సాధించారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ

- మంటలు చెలరేగి డ్రైవర్ సజీవ దహనం

ప్రజాశక్తి- ఆలూరు

ఆలూరు నుంచి కర్నూలుకు వెళ్లే దారిలో చిన్నహోతూరు గ్రామ సమీపంలో ఆగి ఉన్న లారినీ మరో లారీ ఢీకొనడంతో ఇంజిన్‌లో మంటలు చెలరేగి డ్రైవర్ సజీవదహనమైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు... సోమవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో పెద్ద శబ్దం రాగా స్థానికులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ డ్రైవర్ మంటల్లో చిక్కుకుని ఆర్తనాదాలు చేస్తూ సజీవదహనం అయ్యారు. సంఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఐరన్ ఓర్ డస్ట్ లోడ్‌తో ఆగి ఉన్న కర్ణాటకకు చెందిన లారీ (కెఎ 34 సి 0524)ని తెలంగాణకు చెందిన సిమెంట్ పౌడర్ లారీ (టిఎస్ 01 యుసి 7098) ఢీకొన్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

దగ్ధమైన లారీ

నాలుగో రోజు జోరుగా నామినేషన్లు

నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాలుగో రోజు సోమవారం నామినేషన్ల ప్రక్రియ జోరుగా సాగింది. కర్నూలు జిల్లాలో 34 నామినేషన్లు, నంద్యాల జిల్లాలో 25 నామినేషన్లు దాఖలయ్యాయి. కర్నూలు పార్లమెంట్‌కు 5, అసెంబ్లీ నియోజకవర్గాలకు 29 నామినేషన్లు దాఖలయ్యాయి. వార్త 3లో

నామినేషన్ పత్రాలను అందజేస్తున్న బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

నామినేషన్ పత్రాలను అందజేస్తున్న టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి

నామినేషన్ పత్రాలను అందజేస్తున్న టిడిపి ఆళ్లగడ్డ అభ్యర్థి అఖిలప్రియ

పత్రాలను అందజేస్తున్న వైసిపి మంత్రాలయం అభ్యర్థి బాలనాగిరెడ్డి

పత్రాలను దాఖలు చేసిన టిడిపి మంత్రాలయం అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి

నామినేషన్ పత్రాలను అందజేస్తున్న ఆదోని ఎమ్మెల్యే అభ్యర్థి సాయిప్రసాద్‌రెడ్డి

టెన్త్‌లో ఎపిజె అబ్దుల్ కలాంలో అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు లోని ఎపిజె అబ్దుల్ కలాం ఫౌండేషన్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి వెల్లడించారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించారన్నారు. ఉమెరా ఇక్బాల్ 593 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచారని పేర్కొన్నారు. అలాగే 550కు పైగా మార్కులు సాధించిన వారిలో దాదాపుగా అనేకమంది విద్యార్థులు ఉన్నారు. 500 లోపం మార్కులు సాధించిన వారు దాదాపుగా 42 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మరిన్ని ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

విద్యానగర్ మాంటిస్సోరి టెన్త్‌లో ప్రభంజనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

స్థానిక విద్యానగర్ మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో 600 కు గాను 595 మార్కులు సాధించి ప్రభంజనాన్ని సష్టించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో ప్రధానోధ్యాలు మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో వరుసగా 595, 594, 593, 592.... మార్కులతో పాటుగా 46 మంది విద్యార్థులకు 550 పైగా మార్కులు 87 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించి విజయకేతనాన్ని ఎగురవేశారన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కెఎస్‌వి రాజశేఖర్ , విద్యార్థులను, ఉపాధ్యాయబృందాన్ని అభినందిస్తూ ఇంతటి ఘన విజయాన్ని సాధించండం హర్షించదగిన విషయమన్నారు.

కాకతీయ స్కూల్ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు మద్దూర్ నగర్ లోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం స్కూలులో పదవ తరగతి ఫలితాల్లో విజయ డంకా మ్రోగించింది. స్కూల్ టాపర్స్ గా సి.సాయి పవన్ 578/600,ఎం.సాయి సుమలత 577/600,ఆర్. హరిత 571/600. ఇంతటి ఘన విజయానికి కారకులైన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి, వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ కరెస్పాండెంట్ ఎమ్. సుమతి .హెడ్మాస్టర్ కె. రామస్వామి అభినందించారు.

సంగాలలో ప్రతి ఇంటికి టిడిపి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

సి-బెళగల్ మండలం సంగాల గ్రామంలో కోడుమూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులుడి.విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం ప్రతి ఇంటికి టిడిపి కార్యక్రమాన్ని సోమవారం టిడిపి కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి నిర్వహించారు. విష్ణుసేన అధ్వర్యంలో చేపట్టిన పలుసేవ కార్యక్రమాలు ప్రజలకి వివరించారు. అనంతరం టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ... యువతకు రూ.20 లక్షల ఉద్యోగ అవకాశాలు లేదా నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి చెల్లిస్తామని చెప్పారు. స్కూల్‌కు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15000 ఆర్థిక సహాయం అందిస్తామని పేర్కొన్నారు. ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తామన్నారు. ప్రతి మహిళకు నెలకి రూ.1500 ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. మహిళలకి రాష్ట్రమంతటా ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. వెంకటేశ్వర్లు, నడిపి హనుమంతు మాజీ సర్పంచి, లక్ష్మన్న, రాంబాబు, హరి, రవి, రామకృష్ణ, మహేష్, సురేష్, రాజశేఖర్, జనసేన నాయకులు కార్యకర్తలు, మండల, గ్రామ, బూత్ స్థాయి కార్యకర్తలు, టిడిపి జనసేన అభిమానులు, విష్ణుసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

నారాయణ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పదోతరగతి పరీక్ష ఫలితాల్లో నారాయణ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ఏజిఎం రమేష్ కుమార్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్టానిక వెంకటరమణ కాలనిలోని నారాయణ పాఠశాల ఆవరణలో సోమవారం అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ మాట్లాడుతూ కష్టాన్ని ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని, అందుకు పది ఫలితాలు నిదర్శనమని అన్నారు. జిల్లావ్యాప్తంగా సి. కేదారేశ్వర(595) సి.అజయ్ కుమార్(595) మార్కులు, టి. హరిత(594), శ్లోక(594), ఎం.ఇందిరా ప్రియదర్శిని(594), ఎం.వైభవి (594), కెవి లోహిక (594) మార్కులు సాధించారు. అంతేకాకుండా 593 మార్కులు పైన ఇద్దరికి, 590 మార్కులు పైన 26 మంది, 550 మార్కులు పైన 259 మంది, 500 మార్కులు పైన 441మంది విద్యార్థులు రాణించడం గర్వకారణం అన్నారు. ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులను కోఆర్డినేటర్ పుష్పగుచ్చం అందించి అభినందించారు. ఉత్తమ ఫలితాలకు కారణమైన గురువులు శ్రమిస్తేనే సాధ్యమైందని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ అన్వర్ బాష, కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి శ్రీలక్ష్మి, శ్రీహరి ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో ఏజిఎం రమేష్‌కుమార్ , అధ్యాపకులు

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో అకాడమిక్ అడ్వయిజర్ మమతా మోహన్, అధ్యాపకులు

పదవ తరగతి ఫలితాలలో రవీంద్ర విజయకేతనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు అబ్బాస్ నగర్‌లోని రవీంద్ర పాఠశాలలు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్నాయి. పాఠశాల అత్యధిక మార్కులు జి.యోగేంద్రనాథ్ రెడ్డి 594 మార్కులు సాధించగా ఎస్ శివరామకృష్ణ 593 , సాయి సుశ్రిత వైష్ణవి 592, ఎం.సాయి శ్రీరెడ్డి 591మార్కులు సాధించారు. 575కు పైగా 29,550కు పైగా 55, 500కు మార్కులు పైగా 91 మంది విద్యార్థులు సాధించారు. ఈ అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను,ఈ విజయ సాధించడానికి కృషిచేసిన కోఆర్డినేటర్లను ,అధ్యాపకులను, విద్యార్థుల తల్లిదండ్రులను రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య , చైర్మన్ జివిఎం.మోహన్ కుమార్ అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మమతా మోహన్ వైస్ చైర్మన్ జి.వంశీధర్ అభినందించారు.

వైసిపిలో చేరిన మునగాల ప్రజలు

ప్రజాశక్తి -గూడూరు

గూడూరు మండలం మునగాల ప్రజలు వైసీపీ లో చేరారు. కోట్ల హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ మునగాల మాజీ ఎంపీపీ సత్య రెడ్డి, సర్పంచ్ గోపాల్ .మునగాల రామాంజనేయులు సంక్షేమంలో 30 కుటుంబాలువైసిపిలో చేరాయి. జై జగన్ జై జై జగన్ అని నినదించారు. జి సింగవరం గ్రామంలో వైసిపికి అఖండ మెజార్టీతో గెలిపించాలని గ్రామం మూకుమ్మడిగా కంకణం గట్టుకొని చిన్న బావాపురం నుండి జి సింగవరం వెంకటేశ్వర్లు టెంపుల్ వరకు .జనం నిరాజనం పలికారు. గ్రామస్తులు తమ ఓట్లను రెండు ఫ్యాన్ గుర్తుకి వేస్తామని హామీఇచ్చారు.

డాక్టర్ సతీష్‌ను, హర్షవర్ధన్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

ఒక్కసారి సైకిల్ బట్టన్ పై నొక్కండి

రాక్షస పాలనను అంతమొందించాలి-- బస్తిపాటి నాగరాజు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా రెండో దఫా నామినేషన్ దాఖలు చేశారు.. కలెక్టర్‌లోని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సృజనకు రెండు, మూడు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సంధర్భంగా నాగరాజు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎప్పుడు లేని విధంగా ఈ సారి పార్లమెంట్ స్థానంతో పాటు 7 అసెంబ్లీ స్థానాలను భారీ మెజార్టీతో గెలవబోతున్నామని తెలిపారు. రాక్షస పాలన సాగిస్తున్న జగన్‌కు మరో అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని రావణకాష్టం చేస్తాడని ఆరోపించారు.. జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. ప్రతి సారి 130 సార్లు బట్టన్ నొక్కాను అని చెబుతున్న జగన్ కు .. ఎన్నికల్లో అందరూ ఒక్కసారి సైకిల్ బట్టన్‌నొక్కి జగన్ ని ఇంటికి పంపాలన్నారు. సొంత కుటుంబాన్ని పాలించలేని జగన్‌కు రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని ఆరోపించారు. సొంత చెల్లెలు తన అన్నకు ఓటు వెయ్యొద్దని ప్రచారం చేస్తుండటం జగన్ అరాచక పాలనకు నిదర్శనమని విమర్శించారు. ఇక కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ఎంపీతో పాటు 7 ఎమ్మెల్యే స్థానాలను గెలిపిస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని నాగరాజు.తెలిపారు. అంతకు ముందు జిల్లా టిడిపి కార్యాలయం నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు నిర్వహించిన. భారీ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఎమ్మెల్యే బిటి నాయుడు, కర్నూలు , పత్తికొండ టిడిపి అసెంబ్లీ అభ్యర్థులు టిజి. భరత్, కెఇ.శ్యామ్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించాలి : డాక్టర్ సుధాకర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న రాయపాటి శ్రీనివాసరావు

మూగజీవాల మనుగడకు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ సుధాకర్ సుధాకర్ సూచించారు. ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ ,నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయంలో నైస్ కంప్యూటర్స్ సేవా సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ధరిత్రి దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నాలుగు వైపుల నుండి సముద్రంలోకి ప్లాస్టిక్ , ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వచ్చి చేరడం వల్ల జలరాసులు ప్రమాదంలో పడుతున్నాయన్నారు. ప్లాస్టిక్ , ఎలక్ట్రానిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల వాయు కాలుష్యం వల్ల భూమి పైన నివసించే జీవరాశి అనారోగ్యం పాలు కావడం జరుగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిపై పొరలలో పేరుకుపోవడం వల్ల భూమి లోపల వర్షపు నీరు ఇంక కుండా భూమిపై చెట్లు ఎండిపోవడం జరుగుతున్నదని, ఈ విధంగా భూమి ,జల ,వాయు కాలుష్యాలకు కారణం అవుతున్న ప్లాస్టిక్ ,ఎలక్ట్రానిక్ వ్యర్థాల నుండి మనం మన భూమిని కాపాడుకోవాల్సి ఉన్నదన్నారు .నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించి అతివృష్టి అనావృష్టి కి కారణమవుతున్న ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి వాటిని పునర్వినియోగం చేసేలా చేయడమే అన్ని అనర్థాలకు పరిష్కారం అన్నారు .జిల్లా గ్రంథాలయ ఉప పాలకులు పెద్దక్క మాట్లాడుతూ భావితరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించడం మన బాధ్యత అన్నారు .కార్యక్రమంలో లక్ష్మి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు రాయపాటి నాగలక్ష్మి , వర్మీ కంపోస్టును తయారు చేసే సంస్థ నిర్వాహకులు హరికృష్ణ ,లైబ్రేరియన్ లు పాల్గొన్నారు .అనంతరం 'ప్లానెట్ వర్సెస్ ప్లాస్టిక్స్ 'అనే అంశంపై జరిగిన చిత్రలేఖన, వ్యాసరచన పోటీలలో విజేతలకు నగదు బహుమతులు,సర్టిఫికెట్లు ,మెమొంటోలను ప్రదానం చేశారు.

నాలుగో రోజు జోరుగా నామినేషన్లు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్/నంద్యాల కలెక్టరేట్

కర్నూలు పార్లమెంట్‌కు టిడిపి తరపున బస్తిపాటి నాగరాజు, స్వతంత్ర అభ్యర్థిగా వడ్డే ఉరుకుందు, ఆల్ పీపుల్స్ పార్టీ తరపున తరిగోపుల రాజబాబు, ఎస్‌డిపిఐ తరపున షేక్ జహంగీర్ అహ్మద్, కాంగ్రెస్ తరపున రాంపుల్లయ్య యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. కర్నూలు అసెంబ్లీ స్థానానికి సూపర్ రేంజర్స్ పార్టీ తరపున సందెపోగు రాఘవేంద్ర, జాతీయ సమ సమాజ పార్టీ తరపున ఎ.పెద్ద రామయ్య యాదవ్, స్వతంత్రులుగా ఎస్.నౌషాద్, హుసేన్ పీరా సాహెబ్, ఇంతియాజ్ బాషా, బికె.నాగరాజు, పాణ్యం నియోజకవర్గానికి సిపిఎం తరపున డి.గౌస్ దేశాయ్, వైసిపి తరపున కాటసాని రాంభూపాల్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా జలదుర్గం సీతమ్మ నామినేషన్ దాఖలు చేశారు. పత్తికొండ అసెంబ్లీకి నేషనల్ నవ క్రాంతి పార్టీ తరపున వాల్మీకి పెద్దయ్య, ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ తరపున ఎం.వెంకటేష్, సిపిఐ తరపున పి.రామచంద్రయ్య, వైసిపి తరపున కంగాటి శ్రీదేవి, స్వతంత్ర అభ్యర్థిగా జి.రాజు నామినేషన్ దాఖలు చేశారు. కోడుమూరు అసెంబ్లీకి ఇండియా ప్రజా బంధు పార్టీ తర పున మల్లెపు రాజు, కాంగ్రెస్ తరపున పరిగెల మురళీ కృష్ణ, యుగ తులసి పార్టీ తరపున మస్కిట్, స్వతంత్రులుగా బేబి రాధ, ద్వారం సతీష్, ఎమ్మిగనూరుకు టిడిపి తరపున బి.వి.జయనాగేశ్వరరెడ్డి, బైరెడ్డి నిత్యాదేవి, వైసిపి తరపున బుట్టా రేణుక, బిఎస్‌పి తరపున రాఘవేంద్ర నామి నేషన్ దాఖలు చేశారు. మంత్రాలయం అసెంబ్లీకి వైసిపి తరపున వై.బాలనాగిరెడ్డి, టిడిపి తరపున ఎన్.రాఘవేంద్ర రెడ్డి, ఆదోని స్థానానికి వై.సాయి ప్రసాద్ రెడ్డి, ఆలూరు అసెంబ్లీకి బి.వీరభద్రగౌడ్, బి.గిరి మల్లేష్ గౌడ్ నామినేష న్లను దాఖలు చేశారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గా నికి 6గురు అభ్యర్థులు, అసెంబ్లీ నియోజకవర్గాలకు 19 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సంబంధిత పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు సమర్పించారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు సోమవారం తెలిపారు. పోటీ చేసిన అభ్యర్థుల వివరాలను ఆయన వివరించారు. నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంకు బైరెడ్డి శబరి, టిడిపి అభ్యర్థిగానూ, జి.వెంకటరమణ, స్వతంత్ర అభ్యర్థిగా, మల్లేశ్వరుడు, స్వతంత్ర అభ్యర్థిగానూ జి.రామ పుష్పావతి, స్వతంత్ర అభ్యర్థి, సింధు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాను,శివకుమార్, స్వతంత్ర అభ్యర్థిగాను పార్లమెంటు స్థానానికి నామినేషన్లు వేసి రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులుకు సమర్పిం చారు. అలాగే జిల్లాలోని ఆయా నియోజకవర్గాల వారీగా ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం కు టిడిపి అభ్యర్థిగా భూమా అఖిల ప్రియ, నీతి నిజాయితీ పార్టీ నుండి చుండూరు వెంకటరమణ, ప్రజా ఏక్తా పార్టీ నుండి ముక్కమల్ల కృష్ణారెడ్డిలు నామినేషన్ లను దాఖలు చేసి రిటర్నింగ్ అధికారికి అందజేశారు. శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం కు బహుజన సమాజ్ పార్టీ తరపున పల్లె చంద్రశేఖర్,టిడిపి నుండి బుడ్డా రాజశేఖర్ రెడ్డి (2 సెట్లు) సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి మహమ్మద్ యూనిస్, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ తరపున చింత నాగేశ్వరావు (2 సెట్లు)నామినేషన్లు రిటర్నింగ్ అధికారి కి సమర్పించారు. నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం కు తెలుగుదేశం నుండి జి జయసూర్య, బండి జయరాజు నామినేషన్ దాఖలు చేయగా వైఎస్ఆర్‌పీ తరుపున ధారా సుధీర్, వైఎస్ఆర్‌పి, స్వతంత్ర అభ్యర్థిగా ఎం.బాలరాజు రిటర్నింగ్ అధికారుల వద్ద నామినేషన్ లు దాఖలు చేశారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి టిడిపి తరుపున యాపర్ల లక్ష్మీనరసమ్మ, టిడిపి నుండి ఎన్ఎండి ఫరూక్, నామినేషన్ లు రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గం కు స్వతంత్ర అభ్యర్థు లుగా కునుదుల వెంకటరెడ్డి, ఎర్రగుడి మధు కృష్ణ, గోగుల సుగుణమ్మలు నామినేషన్లు దాఖలు చేసి నామినేషన్ పత్రా లను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. డోన్ అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్, స్వతంత్ర అభ్యర్థి ఆవుల మహేష్, టిడిపి అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేసి, నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కాటసాని

నామినేషన్ పత్రాలు అందజేస్తున్న నాగరాజు

'పది' ఫలితాల్లో సత్తా చాటిన 'విజేత'

- మండల టాపర్ గా సందీప్ సింగ్

ప్రజాశక్తి - ఆస్పరి

సందీప్ సింగ్

పదో తరగతి ఫలితాల్లో ఆస్పరి విజేత స్కూల్ విద్యార్థి ఆర్‌పి.సందీప్ సింగ్ సత్తా చాటారు. 580 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. విజేత యాజమాన్యం, ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైందని ఆర్‌పి.సందీప్ సింగ్ ఆనందం వ్యక్తం చేశారు. పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు పాఠశాల కరస్పాండెంట్ మల్లేష్, ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. విజేత స్కూల్‌లో ఫాతిమా 569, గణేష్ 557, సునీత 548, ఆలీయునస్ 547, కృష్ణ శరణ్య 546, సుస్మిత 515, సాహో భీమ్ 510 మార్కులు సాధించారు. కైరుప్పల జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థిని ముబీన్ 511, ములుగుందం జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి హరికృష్ణ 552, తంగరడోణ జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి 510, చిగిలి జడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి నాగవేణి 542, ఎపి మోడల్ స్కూల్ కావ్యశ్రీ 578 మార్కులు సాధించారు. పది ఫలితాల్లో మండల మొత్తం 51.33 శాతం ఉత్తీర్ణత నమోదయినట్లు సోమవారం ఎంఇఒ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

'పది'లో నేషనల్ ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - ఆదోని

పదో తరగతి ఫలితాల్లో నేషనల్ పాఠశాల విద్యార్థులు 590 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని అధినేత జి.గోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం వెలువడిన పది ఫలితాల్లో కె.శివరాజ్ 590 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు. సారియా అంజుమ్ 579 మార్కులతో ద్వితీయ స్థానం, అభినయ్ 573 మార్కులతో తృతీయ స్థానం సాధించారని చెప్పారు. విద్యార్థులను, విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రధానోపాధ్యాయులు సత్యశ్రీ, డైరెక్టర్ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పెళ్లి ఇంట విషాదం

- గుండె పోటుతో పెళ్లి కూతురు తండ్రి మృతి

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని కలుదేవకుంట గ్రామంలో పెళ్లి ఇంట విషాదం నెలకొంది. సోమవారం గ్రామానికి చెందిన బోయ వీరేష్ (49)కు ఛాతిలో మంట అని కలుదేవకుంటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా అక్కడే ఛాతి నొప్పితో కింద పడిపోయారు. పరీక్షించిన వైద్యులు కొన ఊపిరితో ఉన్నారని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం ఎమ్మిగనూరు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈనెల 26న వీరేష్ కూతురు శ్రావణి పెళ్లి ఉందని, పెళ్లి పత్రికలు పంచి వివాహ వేడుకకు సమాయత్తం అవుతుండగా ఈ ఘటన చోటు చేసుకోవడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. వీరేష్‌కు భార్య మీనాక్షి, కుమారుడు, కూతురు ఉన్నారు.

వింధ్యశ్రీ పాఠశాల ఆణిముత్యం

ప్రజాశక్తి - ఆదోని

విద్యశ్రీ

పదో తరగతి ఫలితాల్లో వింధ్యశ్రీ ఉన్నత పాఠశాలకు చెందిన కె.విద్యశ్రీ 561 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారని పాఠశాల కరస్పాండెంట్ జ్యోతి నాగేంద్ర తెలిపారు. సోమవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో కె.కృష్ణవంశీ రెడ్డి 559 మార్కులతో రెండో స్థానం, కె.పవన్ 549 మార్కులతో మూడో స్థానంలో నిలిచారన్నారు. మొదటి డివిజన్‌లో 24 మంది, రెండో డివిజన్‌లో నలుగురు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. విద్యార్థులను, తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు.

తెర్నేకల్ గ్రామ విద్యార్థికి 593

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ గ్రామానికి చెందిన ఉప్పర నాగేష్ కుమార్తె త్రివేణి పదో తరగతి ఫలితాల్లో 593 మార్కులు సాధించారు. త్రివేణి ఆదోనిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతూ పదో తరగతి ఫలితాల్లో 593 మార్కులు సాధించారు. సర్పంచి మొగతాల్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ... త్రివేణి మంచి మార్కులు సాధించి తమ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చారని తెలిపారు. ఆమె ఇంకా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు.

ప్రతిభను చాటిన విద్యార్థులు

ఆదోని : పదో తరగతి ఫలితాల్లో ఆర్ఆర్ లేబర్ కాలనీకి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి హరికృష్ణ 568 మార్కులు సాధించారు. సోమవారం ఉపాధ్యాయులు రమేష్ నాయుడు మాట్లాడుతూ... 172 మంది విద్యార్థులకు గాను 104 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 12 మంది 500 మార్కులకు పైగా సాధించారని చెప్పారు. విష్ణువర్ధన్ అనే విద్యార్థి గణితంలో 100కు 100 మార్కులు సాధించారని అభినందించారు.

శ్రీచైతన్య పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ గౌసియా ఖానం, హరికృష్ణ తెలిపారు. అనురాధ అనే విద్యార్థి 595 మార్కులు, శశి మాధురి 594 మార్కులు సాధించినట్లు తెలిపారు. 19 మంది విద్యార్థులు 550కి మార్కులు సాధించినట్లు చెప్పారు.

బాలనాగిరెడ్డి కుటుంబ సభ్యుల ప్రచారం

పెద్దకడుబూరు : వైసిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి గెలుపు కోసం ఆయన కుటుంబ సభ్యులు సోమవారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని నాగలాపురం, ఓంనగర్ గ్రామాల్లో వై.బాలనాగిరెడ్డి కుమార్త వై.ప్రియాంక రెడ్డి, వై.సీతారామరెడ్డి కుమార్తె వై.వీణా రెడ్డి, వై.ప్రదీప్ రెడ్డి సతీమణి వై.కుమారి ఇంటింటికి వెళ్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, హనుమంతు రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

కొండగేని వీధి నుంచి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - కోసిగి

కోసిగి మేజర్ పంచాయతీలో టిడిపికి కంచుకోట 2వ వార్డు కొండగేని వీధి నుంచి నాగరాజు, వీరేష్, కోసిగయ్యతో పాటు దాదాపు 20 కుటుంబాలు వైసిపిలో చేరాయి. సోమవారం వైసిపి మండల ఇన్‌ఛార్జీ పి.మురళీ మోహన్ రెడ్డి, ఎంపిపి ఈరన్న ఆధ్వర్యంలో టిడిపిని వీడి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత దశాబ్దాల కాలంగా తమ కాలనీలో ఎలాంటి అభివృద్ధి పనులూ చేపట్టలేదని తెలిపారు. 'గడపగడపకు మన ప్రభుత్వం'లో భాగంగా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. వెంటనే తాగునీటి పైపు లైన్ ద్వారా కుళాయిలు, సిసి రోడ్లు వేసినట్లు తెలిపారు. అనంతరం నర్సన్న, వీరేష్, అలుకూరయ్య, నర్సిరెడ్డి, పెద్ద హంపయ్య, చిన్న హంపయ్య, వీరేష్, తిక్కయ్య, కోసిగయ్య, వీరేష్‌లు వైసిపిలో చేరారు. ప్రతాప్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిన టిడిపి నాయకులు

ఘనంగా పీఠాధిపతుల పుట్టినరోజు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల 53వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక శ్రీగురుసార్వభౌమ సంస్కృత విద్యాపీఠం విద్యార్థులు, శ్రీమఠం సిబ్బంది పీఠాధిపతులకు తైల అభ్యంగన స్నానం చేయించారు. అనంతరం హారతితో పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు రాఘవేంద్రస్వామి ఆరాధ్య దైవమైన మూలరాములకు విశిష్ట పూజలు నిర్వహించారు. పీఠాధిపతుల పుట్టినరోజు సందర్భంగా యాగశాలలో మృత్యుంజయ, ఆయుష్య, పవమాన తదితర హోమాలకు పూర్ణాహుతి నిర్వహించారు. శ్రీమఠం సిబ్బంది, భక్తులు, మంత్రాలయం వాసులు పీఠాధిపతులకు పూల మాలలు వేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

'పది'లో ప్రతిభ ప్రభంజనం

ప్రజాశక్తి - కౌతాళం

పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాషా తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... పాఠశాలలో 82 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో 8 మంది బాలికలు మండల టాపర్లుగా విజయం సాధించారని చెప్పారు. ఎస్‌బి.ఉమాదేవి 556 మార్కులతో మొదటి స్థానం, కె.శ్రావణి 548తో రెండో స్థానం, జె.సుజాత 544తో మూడో స్థానం, బి.రశ్మీ 542తో నాలుగో స్థానం, ఎం.విజయలక్ష్మి 540తో ఐదో స్థానం, వై.మంజు భార్గవి 536తో ఆరో స్థానంలో నిలిచారని తెలిపారు. బి.రశ్మీ సోషల్ సబ్జెక్ట్‌లో 100కు 100 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఇంతటి ఘనవిజయం అందించిన విద్యార్థులందరినీ పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో విద్యార్థుల ను పుష్పగుచ్ఛాలతో అభినందించారు. భీమేష్, రాజు, జయలక్ష్మి, ఉపాధ్యా యులు ఈరన్న, శిరీష, ముంతాజ్, సునీల్, సురేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో బాలికలే టాపర్లు

ప్రజాశక్తి - గోనెగండ్ల

పదో తరగతి ఫలితాల్లో బాలికలు అత్యధిక మార్కులు సాధించి మండలంలో టాపర్లుగా నిలిచినట్లు ఎంఇఒ-1 రామాంజనేయులు, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ షాహినా పర్వీన్ సోమవారం తెలిపారు. 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక మోడల్ పాఠశాల, కెజిబివి నుంచి 582 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 191 మంది బాలికలు, 142 మంది బాలురు మొత్తం 333 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. మోడల్ పాఠశాల నుంచి ఎం.శిల్పా 552, టి.వెంకటరాముడు 545, కె.ఉదయ్ 533, జడ్‌పి హైస్కూల్ గోనెగండ్ల నుంచి కె.రూపారాణి 517, వేముగోడు నుంచి జి.మహేష్ 502 మార్కులు సాధించినట్లు చెప్పారు.

టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ నామినేషన్

నామినేషన్ వేసేందుకు వస్తున్న భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థిగా భూమా అఖిలప్రియ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు అఖిల ప్రియ తన స్వగృహం వద్ద నుంచి ప్రత్యేక వాహనంపై ర్యాలీగా టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో కలిసి బయలుదేరి తహశీల్దార్ కార్యాలయం చేరుకున్నారు. అనంతరం నామినేషన్ పత్రాలను అఖిల ప్రియ తన కుమారుడితో కలిసి రిటర్నింగ్ అధికారి మల్లికార్జున్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలప్రియ భర్త భార్గవరామ్, టిడిపి తాలూకా యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, కేంద్ర కాటన్ బోర్డు మాజీ సభ్యులు సిపి శ్రీనివాసరెడ్డి, జనసేన తాలూకా ఇన్చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి, అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగెల విశ్వనాథ్ రెడ్డి, ఇరిగెల ప్రతాపరెడ్డి, జున్ను ప్రసాద్ రెడ్డి, పెసరవాయి చాంద్ బాషా, బిజెపి లక్ష్మిరెడ్డి, గంగుల పృథ్విరాజ్ కుమార్ రెడ్డి, ప్రహ్లాద రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బివి రామిరెడ్డి, డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి, సింగం భరత్ రెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ బాషా, మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, కాంట్రాక్టర్ నన్నే బాయ్ గారి జిలాని, చాగలమర్రి మాజీ సర్పంచి అన్సర్ బాషా, మండల కన్వీనర్లు నరసింహారెడ్డి, కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కూడాల నారాయణరెడ్డి, రంగ నాయకులు, శేఖర్, భూమా బ్రహ్మానందరెడ్డి, భూమా సందీప్ రెడ్డి, సిద్ధి సత్యం తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం అభ్యర్థి నామినేషన్

- భారీ ర్యాలీతో ఎరుపెక్కిన నగరం

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్/హాస్పిటల్

ఎన్నికల పోరు ప్రారంభమైన నేపథ్యంలో ప్రజాస్వామ్య సమరానికి సై అంటూ సిపిఎం పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్ దేశాయ్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. కర్నూలు నగరంలోని కల్లూరు ఇందిరమ్మ కట్ట వద్ద ఆయన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఎంఎ గఫూర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, ఓబులు, రాంభూపాల్, సిపిఐ రాష్ట్ర నాయకులు జగన్నాథంలతో కలిసి అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీ భారీ ఎత్తున ప్రారంభమై చెన్నమ్మ సర్కిల్, కృష్ణానగర్ హైవే బ్రిడ్జి, బిర్లా గేటు, మోక్షగుండం విశ్వేశ్వరయ్య సర్కిల్, వినాయక ఘాట్ మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు అట్టహాసంగా కొనసాగింది. ఈ ర్యాలీలో చిన్న పిల్లలు, మొదలుకొని పండు వద్ధులు సైతం ఎర్రజెండా చేతబట్టి ఉత్సాహంగా ముందుకు కదిలారు. అభ్యర్థి ర్యాలీని స్వాగతిస్తూ బాణాసంచా, టపాసులు పేల్చుతూ, పూలమాలలతో స్వాగతం పలికారు. కార్యకర్తలు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ వచ్చారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎర్రజెండాలను చేతబూని అదే అదే పతాక జైత్రయాత్ర సాగుతోందిరా... పదే పదే రణానికై నగార మోగుతుంది రా... అంటూ యుద్ధానికి సిద్ధమైన సైనికుల్లా ర్యాలీలో క్రమశిక్షణతో అడుగులో అడుగు వేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. ఎర్ర దుస్తులు ధరించిన మహిళలు జెండాలు చేతబట్టి ముందు వరుసలో నడిచారు. వారికి ముందు వరుసలో ప్రజానాట్యమండలి కళాకారులు, డికెఎస్ డప్పు కళాకారులు జజ్జనకరే జనారే అంటూ డబ్బుల దరువులతో దిక్కులు పిక్కటిల్లెలా మోత మోగించారు. అధ్యంతం ఎర్రజెండాల రెపరెపలతో ఎరుపెక్కింది. ఈ ర్యాలీలో పంచ కళ్యాణి గుర్రం సవారి ర్యాలీకి ఆకర్షణగా నిలిచింది. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న అభ్యర్థి కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్యను కలిసి నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ దాఖలు చేసిన సమయంలో అభ్యర్థి వెంట సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ. గఫూర్, నంద్యాల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్, అడ్వకేట్ వెంకటస్వామి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల ఉన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ధనలక్ష్మి, నంద్యాల జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, ఏపీడీకే రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఆనంద్ బాబు, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురుశేఖర్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, కర్నూలు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.రామాంజనేయులు, రాధాకృష్ణ, నారాయణ, నంద్యాల జిల్లా సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు నాగరాజు, సిపిఎం నగర కార్యదర్శులు రాముడు, రాజశేఖర్‌తో పాటు వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యేక వాహనంలో నామినేషన్ వేసేందుకు వెళ్తున్న గౌస్‌దేశాయ్, ఎంఎ.గఫూర్, జగన్నాథం, నిర్మలమ్మ తదితరులు

ప్రదర్శనకు ముందుభాగానా ఆటపాట దప్పుల మోతతో పిఎన్ఎం కళాకారులు

దొంగల ముఠా లీడర్ జగన్ : బైరెడ్డి

- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

- నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరి నామినేషన్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్రంలో ప్రకృతి వనరులు దోపిడీకి గురౌతున్నాయని, దొంగల ముఠాకు లీడర్ వైఎస్ జగన్ అని, రైతులకు నాసిరకం విత్తనాలు అంటగట్టి నట్టేట ముంచిన నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డికి మళ్ళీ ఎంపీ అభ్యర్థిగా టిక్కెట్ ఇచ్చారని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. సోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు టిడిపి ఎంపీ అభ్యర్థిగా డాక్టర బైరెడ్డి శబరి వేలాది టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో వచ్చారు. బైరెడ్డి శబరి తన తండ్రి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చిన్నాన బైరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, ఎన్ఎండి ఖుద్దుస్, లాయర్ మనోహర్ రెడ్డిలతో కలిసి వెళ్లి నామినేషన్ పత్రాలు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులుకు అందజేశారు. అనంతరం నంద్యాల నూనెపల్లె జంక్షన్‌లో జరిగిన ప్రచారసభలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరితో జిల్లాలోని పాటు ఏడు అసెంబ్లీ స్థానాలను టిడిపి గెలువబోతోందని, జన సునామీలో జగన్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమన్నారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్రం ఆగమాగమైందని అన్నారు. సిఎంగా ఒక్క అవకాశం ఇవ్వాలని జగన్ ప్రజలను వేడుకొని ముఖ్యమంత్రి అయ్యాక అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేశారన్నారు. రాష్ట్ర సంపదను వైసీపీ నాయకులు లూటీ చేశారని ఆరోపించారు. అలగనూరు రిజర్వాయర్ కుంగిపోయి చుక్కనీరు లేకుండా ఐదేళ్ళవుతున్నా జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. సిఎంను అడిగే ధైర్యం ఎంపీ, ఎమ్మెల్యేలకు లేకపోవడం సిగ్గుచేటన్నారు. దానకర్ణుడు బుడ్డా వెంగళరెడ్డి, దేశ తొలి పోరాట వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పుట్టిన ఊరిలో ఎంపీ పోచా పుట్టి రైతులకు నాసిరకం విత్తనాలు అందిస్తూ నట్టేట ముంచి ఆ ప్రాంతానికి చెడ్డపేరు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలువబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నంద్యాల ఎంపీ అభ్యర్థి డా.బైరెడ్డి శబరి, అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్‌లతో పాటు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శబరి భర్త శివ చరణ్ రెడ్డి, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

సాయిప్రసాద్ రెడ్డి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆదోని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా వై.సాయిప్రసాద్ రెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు ఆయన నివాసం నుంచి కార్యకర్తలతో సబ్ కలెక్టర్ కార్యాలయానికి భారీ ఊరేగింపుతో వెళ్లారు. మనవరాలు, మనవడితో కలిసి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చి ఆయన మాట్లాడారు. నామినేషన్‌కు ఇంత భారీగా జనం తరలి రావడం చూసి ప్రతిపక్షాల గుండెల్లో రైలు పరిగెడతాయని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలవబోతున్నామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి పథకాల్లో తనకు సాధ్యమైనంత వరకు ప్రజలకు సేవ చేశానని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా జనం తన వైపు ఉన్నారని మరోసారి రుజువైందన్నారు. మే 13న జరిగే పోలింగ్‌లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిగా ఉన్న పార్థసారథికి ఓట్లతో గుణపాఠం చెప్పాలని కోరారు. వైసిపి ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, వైసిపి యువ నాయకులు జయమనోజ్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, కామాక్షి తిమ్మప్ప, నరసింహమూర్తి పాల్గొన్నారు.

'కిడ్డీస్'కు రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు

ప్రజాశక్తి - ఆదోని

పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని కిడ్డీస్ విద్యాసంస్థలు ప్రభంజనాన్ని సృష్టించాయి. హర్షవర్ధన్ అనే విద్యార్థి 597 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడో టాపర్‌గా నిలిచారు. శ్రీవల్లి, శ్రీధర్ రెడ్డి, నవీన్ 596 మార్కులతో నాలుగో స్థానంలో నిలిచారు. హారిక, ఐశ్వర్య, హర్షిత, పూజిత, ఆమిదాల ఐశ్వర్య 595 మార్కులు సాధించారని పాఠశాల డైరెక్టర్లు కేశవ నారాయణరెడ్డి, చిన్నపురెడ్డి సోమవారం తెలిపారు. 9 మంది విద్యార్థులు 595కి పైగా మార్కులు సాధించారని చెప్పారు. 28 మంది విద్యార్థులు 590కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. 142 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు సాధించారని చెప్పారు. 195 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారని చెప్పారు. రాష్ట్ర, జిల్లాలో టాపర్ నిలవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు స్వీట్లు పంచి సంతోషం వ్యక్తం చేశారు.

హర్షవర్ధన్‌కు స్వీట్లు తినిపిస్తున్న డైరెక్టర్లు కేశవ నారాయణరెడ్డి, చిన్నపరెడ్డి

టిడిపితోనే అభివృద్ధి, సంక్షేమం : బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు. సోమవారం 'మన ఊరు - మన బీవీ' కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 29వ వార్డు, మిలటరీ కాలనీలో పర్యటించారు.

ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం తెలిసిన వ్యక్తి అని, టిడిపికి మద్దతు ఇవ్వాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబానికీ మేలు జరుగుతుందన్నారు.

టిడిపిలోకి 50 మంది మహిళలు : పట్టణంలోని 9వ వార్డుకు చెందిన తటస్థ మహిళలు మస్తాన్‌బీ, హసీనా, రాబియా, షేకున్‌బీ, సలీమా, మాబీ, షాజా, అయేషా, మహ్మద్ బీ, దూద్ పీరా, వారి అనుచరులు సుమారు 50 మంది మహిళలు 9వ వార్డు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో బీవీ.జయ నాగేశ్వర రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి బీవీ పార్టీ కండవా కప్పి ఆహ్వానించారు.



బి ఫామ్ అందజేస్తున్న బీవీ

టిడిపి బిఫామ్ అందజేత : టిడిపి అభ్యర్థిగా డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర రెడ్డి మరో సెట్ నామినేషన్ ఫారాలను, బీ ఫామ్ కాపీలను ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

బాలనాగిరెడ్డి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - మంత్రాలయం

వైసిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థిగా వై.బాలనాగిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీకి నామినేషన్ పత్రాలను అందజేశారు. తహశీల్దార్ కార్యాలయానికి వంద మీటర్ల దూరంలో ఉన్న రాఘవేంద్ర సర్కిల్ నుంచి డీఎస్పీ సీతారామయ్య ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య నామినేషన్ దాఖలు చేశారు. బాలనాగిరెడ్డితో మరో నలుగురికి కార్యాలయం లోపలికి అనుమతి ఇచ్చారు. 2009, 2014, 2019లో వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి నాలుగోసారి కూడా కచ్చితంగా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి మండలాధ్యక్షులు జి.భీమిరెడ్డి ఉన్నారు.

వైసిపితోనే సంక్షేమం : బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తెలిపారు. సోమవారం పట్టణంలోని 30, 31వ వార్డుల్లో సోమప్ప నగర్ ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుంచి బుట్టా రేణుక, రాష్ట్ర వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ వై.రుద్రగౌడ్, 30, 31వ వార్డు కౌన్సిలర్లు సిద్ధా శ్రావణి, చెన్నమ్మ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. బుట్టా రేణుక ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలుకరించి సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనకు, ఎంపీ అభ్యర్థి బివై.రామయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బుట్టా శివ నీలకంఠ, వార్డు ఇన్‌ఛార్జీలు పాల శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథ్, గురుదాస్, వార్డు నాయకులు హేమలత, రేఖ, సాయి శ్రీనివాసులు, డీలర్ మధు, శ్రీనివాసులు, వెంకటేష్, శివ, వినోద్, ఉరుకుంద, గిరి, ఆంజనేయ, శ్రీరాములు, తిమ్మప్ప, దరగయ్య, రాష్ట్ర కుర్ణి ఛైర్మన్ బుట్టా శారద, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, టౌన్ బ్యాంకు మాజీ ఛైర్మన్ బిఎన్.నాగరాజ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అబ్రార్, కౌన్సిలర్లు డిష్ కేశవరెడ్డి, సుధాకర్, వార్డు ఇన్‌ఛార్జీలు విశ్వనాథ, రమేష్, కోటకొండ నరసింహ, నాయకులు మాధవస్వామి, యు.రమేష్, ఇంద్రసేనారెడ్డి, కుమార్, ఖాజా, సురేష్ చౌదరి, భాస్కర్ రెడ్డి, గురవయ్య, మాబు బాష, ఉరుకుంద గౌడ్, గట్టు జయరాముడు, గడ్డం ఆంజనేయ, నరసరాజు, యూసుఫ్, టికె.గౌస్, ఫక్రుద్దీన్, మంజునాథ్, షేక్ చాంద్ బాష, రఘువీర్, ఫయాజ్, ఉబేద్ పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా రేణుక

కాంగ్రెస్ అభ్యర్థిగా మురళీకృష్ణ రాజ్ దొర

ప్రజాశక్తి - కోసిగి

కాంగ్రెస్ మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థిగా కోసిగికి చెందిన పిఎస్.మురళీ కృష్ణరాజ్ దొరకు అవకాశం దక్కింది. నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మురళీ కృష్ణ రాజ్ దొర పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఆదివారం రాత్రి మురళీ కృష్ణరాజ్ దొరకు పిసిసి అధ్యక్షులు షర్మిల రెడ్డి బిఫారం అందజేశారు. కాంగ్రెస్ టికెట్ మురళీ కృష్ణరాజ్ దొరకు వచ్చినట్లు తెలియడంతో కాంగ్రెస్ కార్యకర్తలు, ఆయన అభిమానులు సోమవారం సంతోషం వ్యక్తం చేశారు.

మురళీ దొర కుటుంబ నేపథ్యం

మురళీ దొర తండ్రి కీర్తిశేషులు పిఎస్.సత్యనారాయణ రాజు (దొర) అప్పట్లో ఏఐసిసి మెంబర్‌గా పనిచేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరఫున మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ కుటుంబం గురించి తెలుసుకున్న షర్మిల రెడ్డి మురళీ కృష్ణ రాజ్ దొరను పిలిచి మంత్రాలయం కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానం తమ కుటుంబాన్ని గుర్తించి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం సంతోషంగా ఉందని మురళీ దొర తెలిపారు. టికెట్ కేటాయించిన కాంగ్రెస్ అధిష్టానం రాహుల్ గాంధీకి, మల్లికార్జున ఖర్గేకు, షర్మిల రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే త్వరలోనే నామినేషన్ వేస్తానని తెలిపారు. గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉరుకుంద దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా, అలాగే రైల్వేలో డిఆర్ ఈసీసీ మెంబర్‌గా పని చేసినట్లు తెలిపారు.

బి ఫారం అందుకున్న మురళీ కృష్ణ రాజు దొర

పది ఫలితాల్లో 'ఫాతిమా' ప్రతిభ

ప్రజాశక్తి - చిప్పగిరి

పదో తరగతి ఫలితాల్లో చిప్పగిరిలో ఉన్న ఫాతిమా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించి ప్రతిభ చాటారు. సోమవారం ప్రకటించిన ఫలితాల్లో ఫాతిమా పాఠశాలకు చెందిన ఉమర్ అబ్దుల్ 520 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. చిప్పగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.నవీన 509 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు. ఎంఇఒలు సావిత్రమ్మ, బాల నాయుడు, ఫాతిమా ప్రధానోపాధ్యాయులు అజిత విద్యార్థులకు అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ... ఇష్టపడి చదివితేనే మంచి మార్కులు సాధించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.



మండల టాపర్‌గా నిలిచిన ఉమర్ అబ్దుల్లా

పాములపాడు మండలంలో 78 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలంలో పదో తరగతి పరీక్షల్లో 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్ పాఠశాలలో పి.పవన్ 583 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. వివేకానంద విద్యా విహార్ పాఠశాల టాపర్‌గా జశ్విక 567 మార్కులు, పాములపాడు జడ్పీహెచ్ హైస్కూల్ విద్యార్థి ఉదయ్ కిరణ్ 556 మార్కులు పాఠశాల టాపర్‌గా నిలిచారు. వేంపెంట జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థి అభిలాష్ 551 మార్కులు, తుమ్మలూరు జెడ్‌పిహెచ్ పాఠశాల విద్యార్థి సానియా 541 మార్కులు, కేజీబీవీ పాఠశాల విద్యార్థి పాఠశాల టాపరుగా వీర్తన 521 మార్కులు సాధించారు. వాడాల జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థి మహిళా భాయ్ 486 మార్కులు, మిట్ట కందల జెడ్పిహెచ్ పాఠశాల టాపర్గా వెంకటలక్ష్మి 465 మార్కులు సాధించారు. లింగాల జడ్పీహెచ్ పాఠశాల టాపర్గా జోసెఫ్ 419 మార్కులు సాధించారు. ఎంఈఓ బాలాజీ నాయక్ మాట్లాడుతూ మండలంలో401 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 313 మంది విద్యార్థులు పాస్‌అయిన్నట్లు తెలిపారు. టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు ఎంఈఓ బాలాజీ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.

పి.పవన్

జస్విక

రాఘవేంద్ర రెడ్డి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - మంత్రాలయం

టిడిపి మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థిగా నల్లగొని రాఘవేంద్ర రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీకి తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే కార్యాలయంలోకి అనుమతి ఇచ్చారు. ఆయన వెంట ఆయన కుమారుడు రాకేష్ రెడ్డి, ఇద్దరు న్యాయమూర్తులు, మరో టిడిపి నాయకులు ఉన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. విజయం తమదే అంటూ 'విక్టరీ' గుర్తును చూపెట్టారు.

బీ ఫారం అందుకున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసిన వారికి ఎంపీగా పోటీ చేసిన వారికి ఆదివారం నాడు నారా చంద్రబాబు నాయుడు వారి అభ్యర్థులకు పార్టీ బీఫారములను అందించారు. సోమవారం నాడు శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్న చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి క్షేత్రంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం. శ్రీశైలం నియోజవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డికి దేవుని సన్నిధిలోనే పార్టీ బీ ఫారాన్ని అందించారు.

బీఫారం అందిస్తున్న చంద్రబాబు నాయుడు

నాపరాతి పరిశ్రమను నాశనం చేసిన వైసిపి : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపి ప్రభుత్వం నాపరాతి పరిశ్రమను నాశనం చేసిందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి బిసి జనార్దన్ రెడ్డి విమర్శించారు. సోమవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన 250 కుటుంబాలు వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వైసీపీ నాయకులు అన్నెం జయరామిరెడ్డి, అన్నెం మారుతి ప్రసాద్ రెడ్డి, అన్నెం గురివిరెడ్డి, అన్నెం సాయినాథరెడ్డి, అన్నెం చంద్రశేఖర్ రెడ్డి, అన్నెం శివప్రసాద్ రెడ్డిల ఆధ్వర్యంలో 250 కుటుంబాల వారికి బీసీ జనార్దన్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం నాపరాయి పరిశ్రమను దారుణంగా దెబ్బతీసిందని విమర్శించారు. ఇచ్చిన హామీ ఒక్కటి కూడా సక్రమంగా నిర్వర్తించలేదని, రాయల్టీ చెక్ పోస్ట్ ఎత్తివేస్తానని మాట ఇచ్చి ఎమ్మెల్యే కాటసాని మాట తప్పారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. కలిసికట్టుగా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుందామని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సంగపట్నం పక్కిరారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి నాయకులు

పది ఫలితాల్లో శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - నంద్యాల

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 2024 ఎస్ఎస్సి ఫలితాల్లో నంద్యాల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎస్ఎస్సి ఫలితాల్లో 600 మార్కులకు 594 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో సత్తా చాటారని స్కూలు డైరెక్టర్ పి షావల్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో 594 మార్కులు జోషిత, హర్షితలు సాధించారని తెలిపారు. ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 మార్కులకు పైగా సాధించారని, 550 మార్కులకు పైగా 97 మంది, 500 పైగా 214 మంది మార్కులు సాధించి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తెచ్చారని తెలిపారు.

విద్యార్థినులను అభినందిస్తున్న దృశ్యం

విద్యార్థులతో విజయాణి స్కూల్ యాజమాన్యం

'పది'లో విజయవాణి విజయకేతనం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

పదవ తరగతి ఫలితాలలో నందికొట్కూరు పట్టణానికి చెందిన విజయవాణి హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారని పాఠశాల యాజమాన్యం సి. రామసుబ్బారెడ్డి, కె.వి రామిరెడ్డి, సి శేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ కే సాజిదా 591/600, ఎస్ మిస్బాబీ 591/600 మార్కులతో నందికొట్కూరు పట్టణంలో టౌన్ టాపర్‌గా నిలిచారని తెలిపారు. ఏ భువనేశ్వరి 588, పి ఇర్ఫాన్ 588, కే తబసుమ్ 588 మార్కులు సాధించారని తెలిపారు. అలాగే 39 మంది విద్యార్థులు 550 మార్కులు సాధించారని, 500 మార్కులకు పైన 93 మంది విద్యార్థులు సాధించాలని వారు తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

మండల టాపర్‌గా మధు పావని

ప్రజాశక్తి - బేతంచెర్ల

పదవ తరగతి ఫలితాల్లో బేతంచర్ల పట్టణంలోని నారాయణ స్కూల్లో చదువుతున్న మధు పావని సోమవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో600 మార్కులకు 590 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అదే స్కూల్లో చదువుతున్న భువన, దాదా రాజ్ అలీ బేగ్ 586 మార్కులతో ద్వితీయ స్థానం, అక్షయ 585 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా శ్రీ నారాయణ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను అభినందించారు. 100% ఫలితాలు సాధించడమే కాకుండా మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో ఉత్తమ మార్కులు సాధించడం పట్ల శ్రీ నారాయణ స్కూల్ యాజమాన్యం ఆధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీ రాజరాజేశ్వరి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గడివేముల

టెన్త్ ఫలితాల్లో శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రథమ స్థానంలో యస్. కమీరా 574 మార్కులు, ద్వితీయ స్థానంలో కె.నందకిషోర్ 572, కె.ఈశ్వర్ 572మార్కులు, తృతీయ స్థానంలో యన్.ముఖేష్ 566 మార్కులను సాధించారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి 500 మార్కులకు పైగా రాణించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. రామేశ్వర రావు, ఎ. యం.బి.యన్. రాఘవేంద్ర రావు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

'బాల అకాడమీ' విద్యార్థుల విజయ భేరి

ప్రజాశక్తి - నంద్యాల : పదో తరగతి పరీక్షల ఫలితాలలో బాల అకాడమీ విద్యాసంస్థ విద్యార్థులు అత్యున్నత స్థాయిలో ఫలితాలు సాధించి విజయభేరి మోగించారని ఎంజివి రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ మాధవీలత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ విద్యార్థులు జి.వెంకట మనోహర్ 593, సి.సాయి హర్షిత 591, ఎస్.అఫ్సాన్ 587, ఎన్. రంషియా 586, ఎస్.ముస్కాన్ 584, కె.భాను తన్మయి 581, ఎస్ఎన్.తన్వీర 581, కె.చరణ్ తేజ 580, 24 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా, 40 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించారని తెలిపారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. ఇంతటి ఉత్తమమైన ఫలితాలను సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రిన్సిపల్ మాధవీ లత

అట్టహాసంగా గిత్త జయసూర్య నామినేషన్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే నందికొట్కూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త సూర్య అన్నారు. సోమవారం నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసుకు నామినేషన్ పత్రాలను గిత్త జయసూర్య అందజేశారు. అనంతరం అల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, అభ్యర్థి జయసూర్య, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు శ్రీకాంత్ రెడ్డిలు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, డీజిల్ పెట్రోల్ ధరలు పెరిగాయని ఆరోపించారు. అలాగే చంద్రబాబు హయాంలో ప్రారంభించిన ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకము గుండ్రేవుల, వేదవతి సాగునీటి ప్రాజెక్టులను తుంగలోకి తొక్కి ఈ ఐదు సంవత్సరాలలో ఒక ఇటుక రాయి కూడా వేయలేదని వారు ఆరోపించారు. టిడిపి అధికారంలోకి వస్తే నందికొట్కూరు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. జరగబోవు ఎన్నికలలో టిడిపి పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

నామినేషన్ పత్రాలను అందజేస్తున్న నేతలు

ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మ కూరు పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో అత్యున్నత ఫలితాలను విద్యార్థిని విద్యార్థులు సాధించారు. ప్రతి పాఠశాలలోనూ 500 పైగా మార్కులు తెచ్చుకున్న వారి సంఖ్య గణనీయంగా ఉన్నది. స్థానిక శ్రీ నారాయణ విద్యా విహార్ హై స్కూల్ నందు 70 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 67 మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారు. ఈ పాఠశాలలో రాష్ట్రస్థాయి ర్యాంకును రశ్మిత 592 మార్కులు సాధించింది. సబ్య 588 శివ రమ్య 585 మార్కులు సాధించారు. పాఠశాల కరస్పాండెంట్ గంజి రాజశేఖర్ గంజి కుమార్ తదితరులు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిల అభినందించారు. గౌతమి హైస్కూల్ నందు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గోపిశెట్టి, వసధర డైరెక్టర్ ప్రణీత్ తెలిపారు. గౌతమి హైస్కూల్ పాఠశాలందు అలేఖ్య అక్షర 590, సఫియా 587, 500 మార్కులు పైగా సాధించిన సంఖ్య గంజనేయంగా ఉన్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. శ్రీ చైతన్య హై స్కూల్ నందు చిన్మయి 591 మార్కులు సాధించారు. 500 పైగా మార్కులు సాధించిన వారు పాఠశాలలో 25 మంది విద్యార్థులు ఉన్నారని కరస్పాండెంట్ ఏజీబీ సురేష్ తెలిపారు. నలంద హైస్కూల్ నందు 100% ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ ఎంవి చలపతి తెలిపారు. శాంతినికేతన్ హైస్కూల్ నందు 500 పైగా మార్కులు సాధించిన వారు 6 మంది విద్యార్థులు ఉన్నట్లు పాఠశాలలో శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ క్రీస్తుదాసు తెలిపారు.

592 మార్కులు తెచ్చుకున్న రశ్మిత ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు

- మాస్టర్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హలిమా

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పదో తరగతి ఫలితాల్లో నంద్యాల పట్టణంలోని నడిగడ్డలో గల మాస్టర్ పబ్లిక్ స్కూల్లో సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ హలిమా తెలిపారు. సోమవారం పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను కరెస్పాండెంట్ హలీమా, స్కూల్ డైరెక్టర్ దస్తగిరి పర్ల అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు పరీక్ష ఫలితాలలో విజయ ఢంకా మోగించారని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల నిరుపేద పిల్లలు తమ పాఠశాలలో చదువుతున్నారని, సాధారణ ఫీజులతో విద్యార్థులతో కార్పొరేట్ స్థాయి ఫలితాలు సాధించడం సంతోషకరమన్నారు. హబీబా 569 మార్కులతో స్కూల్ టాపర్‌గా, ప్రత్యూష 557 , యాస్మిన్ 521 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారని తెలిపారు. దాదాపు అందరూ విద్యార్థులు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులయ్యారని, సగం మందికి 500 పైగా మార్కులు వచ్చాయని తెలిపారు.

అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో కరస్పాండెంట్

'బాలచంద్ర విద్యానికేతన్' విజయకేతనం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని బాలచంద్ర విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు పది పరీక్ష ఫలితాలలో విజయకేతనం ఎగురవేశారని కరస్పాండెంట్ బాలచంద్రుడు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడం సంతోషకరమన్నారు. తమ పాఠశాల విద్యార్థులు సాధించిన మార్కులు హరికృష్ణ 548, శివరాం 541, శైలజ 535, కార్తీక్ 520తో పాటు 497, 487, 471, 465, 457, 446, 445, 441 లాంటి మార్కులు సాధించారని తెలిపారు. వంద శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

విజయకేతనం చూపిన విద్యార్థులు

పదవ తరగతి ఫలితాల్లో విశ్వశాంతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పదవ తరగతి ఫలితాల్లో పట్టణానికి చెందిన విశ్వశాంతి హైస్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. పి. మునిసిప 589, ఆకుల యోగానంద్, తిరుమలేష్ 581, సల్మా 572 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి 78 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారన్నారు. 42 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారన్నారు. పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మంచి మార్కులు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులు

మండల టాపర్‌గా మోడల్ స్కూల్ విద్యార్థి

ప్రజాశక్తి - పగిడ్యాల :

మండల టాపర్ యశ్వంత్

పదవ తరగతి పరీక్షల్లో మండల టాపర్‌గా మోడల్ స్కూల్ విద్యార్థి అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సుజన సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సోమవారం వెలువడిన పరీక్ష ఫలితాల్లో మోడల్ స్కూల్‌లో చదువుతున్న గుంపుల యశ్వంత్ 577 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారన్నారు. శోభారాణి 568, సమ్రీన్ 561 మార్కులు సాధించారన్నారు. స్కూల్లో చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు 78 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 76 మంది విద్యార్థులు పాసైనట్లు ఇద్దరు విద్యార్థులు ఫెయిల్ అయినట్లు ఆమె తెలిపారు. 500 మార్కులకు పైనే 25 మంది విద్యార్థులకు వచ్చినట్లు ఆమె తెలిపారు. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 98.72 శాతం మంది విద్యార్థులు పాస్ అయినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ తెలిపారు. వై కీర్తి 557 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిందన్నారు. పూజిత 536, పుష్పవతి 532 మార్కులు సాధించారన్నారు.

మెరిసిన రైతు బిడ్డ

- నంద్యాల గురురాజా పాఠశాలలో 594 మార్కులు సాధించిన విద్యార్థి హర్షిత

ప్రజాశక్తి - రుద్రవరం :

పది ఫలితాలలో రుద్రవరం మండలంలోని బీరవోలు గ్రామానికి చెందిన రైతు బిడ్డ 594 మార్కులు సాధించి నంద్యాలలోని గురురాజ పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచింది. వివరాలు.. రుద్ర వరం మండలంలోని బీరవోలు గ్రామానికి చెందిన పుల్లారెడ్డి, శిరీష దంపతుల కుమార్తె ఎం.హర్షిత నంద్యాలలోని గురురాజ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాసి టాపర్‌గా నిలిచింది. తమ కూతురు టాపర్‌గా నిలిచినందుకు తమకెంతో ఆనందంగా ఉందని విద్యార్థిని తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఆ విద్యార్థిని అభినందించారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వెలుగోడు

పదో తరగతి 2023 - 24 సంవత్సరం ఫలితాలలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి సాయి చరణ్ 593 మొదటి స్థానం, డిపాల్ ఇంగ్లీష్ మీడియం నిఖిల్ 592 ద్వితీయ, సుమాంజలి 587 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అనీషా తబస్సుమ్ 578, ఆదిబా 568, రుకియా 566 ఫలితాలు వచ్చాయని కరస్పాండెంట్ ఎం.ఎఫ్ ఇమ్మానియేల్ తెలిపారు. వెలుగోడు జిల్లా పరిషత్ పాఠశాల లో 550 షేక్ సానియా, 546 నాజియా, జి బి ఎం పాఠశాలలో బ్రాహ్మిని 545 మార్కులు సాధించారు. వెలుగోడు మండల వ్యాప్తంగా 579 మంది విద్యార్థులకు గాను 578 మంది పరీక్షలు రాయగా 486 మంది ఉత్తీర్ణత సాధించి 84% ఉత్తీర్ణత శాతాన్ని నమోదు అయ్యిందని ఎంఈఓ బ్రహ్మనాయక్ తెలిపారు.

వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : నందికొట్కూరు మండల పరిధిలోని కొనేటమ్మపల్లె గ్రామానికి చెందిన ఏడుగురు వాలంటీర్లు రాజీనామా చేశారు. సోమవారం సచివాలయం పంచాయతీ సెక్రెటరీ కి వాలంటీర్లు ప్రియాంక, శ్రీదేవి, నాగరేఖ, సునీల్, మౌలాలి, కయును, కైబర్ తమ రాజీనామా పత్రాలను సచివాలయ పంచాయతీ సెక్రెటరీకి అందజేశారు.

కేక్ కట్ చేస్తున్న కరస్పాండెంట్ గుడిసె రామకృష్ణ

పదిలో 'అమరావతి' ప్రతిభ

ప్రజాశక్తి - ఆదోని

పదో తరగతి ఫలితాల్లో అమరావతి పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతతో ప్రతిభ చాటారని స్కూల్ కరస్పాండెంట్ గుడిసె రామకృష్ణ తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ చూపడంతో సోమవారం పాఠశాలలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 576 మార్కులతో బి.సిద్ధార్థ్ పాఠశాల టాపర్‌గా, 547 మార్కులతో వై.రవికుమార్, 528 మార్కులతో పి.శ్వేత ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. విద్యార్థులందరూ కష్టపడి చదవి, ఉపాధ్యాయుల సహకారంతో మంచి మార్కులు సాధించారని ప్రశంసించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో స్కూల్ డైరెక్టర్ మేఘనాథరెడ్డి

అక్షరశ్రీ జయకేతనం

ప్రజాశక్తి - ఆదోని : పదో తరగతి ఫలితాల్లో ఆదోని అక్షరశ్రీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి జయకేతనం ఎగురవేశారని పాఠశాల డైరెక్టర్ మేఘనాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం వెలువడిన ఫలితాల్లో భరణి 595, హుమెర 593, సాధియా 593, సానియా తబసుమ్ 593, సిద్ధార్థ్ 592, శ్రీవిద్య 592, 590కి పైగా మార్కులు ఏడుగురు విద్యార్థులు సాధించారని తెలిపారు. ప్రణాళిక, పట్టుదల ఉంటే సాధ్యం కానిది లేదన్నారు. ప్రిన్సిపల్ రఘు, వైస్ ప్రిన్సిపల్ ఓబులరెడ్డి అభినందనలు తెలిపారు.

గ్రామాల సమస్యలు తీరాలంటే బీవీకి ఓటేయాలి

- టిడిపి నాయకులు

ప్రజాశక్తి - నందవరం : గ్రామాల్లో సమస్యలు తీరాలంటే కచ్చితంగా టిడిపికి ఓటు వేసి గెలిపించాలని టిడిపి నాయకులు తెలిపారు. సోమవారం మండలంలోని నదికైరవాడి గ్రామంలో టిడిపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వర్షాకాలం, వేసవి అని తేడా లేకుండా నదీతీర గ్రామాలు తాగునీటి సమస్యతో కొట్టుమిట్టాడుతున్నాయని తెలిపారు. సమస్య శాశ్వతంగా పరిష్కారం కావాలంటే టిడిపికి ఓటు వేయాలన్నారు. గ్రామాల అభివృద్ధికి టిడిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ గ్రామాలకు నిధులు ఇవ్వకపోవడంతో 20 ఏళ్ల అభివృద్ధిలో వెనక్కి వెళ్లిందని తెలిపారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్, టిడిపి సీనియర్ నాయకులు చిన్న రాముడు, ఖాసీం వలీ, ధర్మపురం గోపాల్, రైస్ మిల్ నారాయణరెడ్డి, వీరా రెడ్డి, బజారి, వీరేష్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

టిడిపిలోకి మురవణి నాయకులు

టిడిపిలో చేరుతున్న నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

పెద్దకడబూరు మండలం హెచ్.మురవణి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. సోమవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి స్వగ్రామమైన మాధవరంలోని స్వగృహంలో ఆయన సోదరులు ఎన్.రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడారు. వైసిపి పాలనలో అభివృద్ధి లేదని, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని టిడిపిలో చేరినట్లు తెలిపారు. దుమ్ముల శివన్న, తలారి చిన్న యాపిలయ్య, చిన్న నరసన్న, గొర్రెల నరసింహుడు, తలారి గోవిందు, చాకలి ఉరుకుందు, చాకలి వీరస్వామి, బోయ లింగన్న, చిన్న హనుమంతు, బిహెచ్.శ్రీనివాసులు, నాగలదిన్నె ఉరుకుంద, బోయ మల్లేష్, బోయ తిమ్మారెడ్డి, మర్కట్ గోవిందు, మజ్జిగ శాంతన్న, బోయ ఎంకన్న, అనుముగళ్ల నరసప్ప, గోసి నాగరాజు, తలారి గుంటప్ప, మాల నరసప్ప, మాల నాగరాజు, మాల గుంటప్ప, ఈరన్న, మాల ఉరుకుంద, బోయ వీరేష్, కటిక పెద్దరాజు, పూల బకాష్, కురువ హనుమంతు, హనుమపురం వెంకన్న, రంగనోళ్ల సత్య, బి.మల్లేష్, చాకలి చిన్న వీరేష్, ఆంజనేయులు, కోసిగి గోపాల్, బత్తిని ఆదం, బి.గోపాల్, బాపురం గోవిందు, కట్టెల తిక్కయ్య, పంగ వెంకటేష్, ఉప్పరి నరేష్, ఉప్పరి నరసింహుడు, హమాలీ రోగన్న, గడిగ హనుమంతు, ఉప్పరి భీమేష్, ఉప్పరి శ్రీను, పరందొడ్ల లసుముడు, వై.ఈరన్న టిడిపిలో చేరారు. సొంటన్న, చెన్నకేశవ గౌడ్, మధు, దస్తగిరి, జంబులన్న, ఉరుకుందు, బిటి.రామ్మూర్తి, రంగయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

వైసిపిలోకి సులువాయి యువత

ప్రజాశక్తి - చిప్పగిరి

కండువా కప్పి వైసిపిలోకి ఆహ్వానిస్తున్న విరుపాక్షి

హోళగుంద మండలం సులువాయి గ్రామానికి చెందిన దాదాపు 30 మంది యువత సులువాయి సర్పంచి మౌలాలి, ఎంపిటిసి మల్లి, సచివాలయ కన్వీనర్ మహ్మద్ రఫీ, వైసిపి సీనియర్ నాయకులు పెద్ద వన్నూరు సాబ్ ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. సోమవారం చిప్పగిరిలోని వైసిపి కార్యాలయంలో టిడిపిని వదిలి వైసిపి అభ్యర్థి బుసినే విరుపాక్షి సమక్షంలో వైసిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. లింగాయత్ మల్లికార్జున, కల్యాణ్ గౌడ్, బసప్ప, వీరేష్, మల్లయ్య, ఎన్.బాబు, ఆర్.బాష, గౌసి మల్లయ్య, హుస్సేనప్ప వైసిపిలో చేరారు. విరుపాక్షి మాట్లాడుతూ... జగన్ మాట ఇస్తే చేసి చూపెడతారని, ఆయనపై ప్రజలందరికీ కూడా నమ్మకం అలా ఉందని తెలిపారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరినీ కలుపుకుని మంచి మెజార్టీ లభించేలా కృషి చేయాలని పార్టీలో చేరిన వారిని కోరారు.

'పది'లో 61.64 శాతం ఉత్తీర్ణత

- మండల టాపర్‌గా రంజిత్ కుమార్

ప్రజాశక్తి - దేవనకొండ

పదో తరగతి ఫలితాల్లో మండలంలోని అన్ని జిల్లా పరిషత్, ప్రయివేట్ పాఠశాలల్లో 61.64 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 704 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 434 మంది ఉత్తీర్ణత సాధించారు. దేవనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రంజిత్ కుమార్ 567 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. కరివేముల జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన సరస్వతి 541 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు. టి.కోటకొండ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన షాజహాన్ 521 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. తెర్నేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అత్యల్పంగా 47 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. అత్యధికంగా ఎఫ్ఆర్ ఉన్నత పాఠశాల 91 శాతం ఉత్తీర్ణత సాధించింది. గతేడాది కంటే ఈ ఏడాది అన్ని పాఠశాలల్లో ఉత్తీర్ణత గణనీయంగా తగ్గింది.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

'పది'లో 43.62 శాతం ఉత్తీర్ణత

- మండల టాపర్‌గా నిలిచిన గొల్ల శ్రావణి

ప్రజాశక్తి - నందవరం

పదో తరగతి ఫలితాల్లో మండలంలో 43.62 శాతం ఉత్తీర్ణత నమోదయింది. 7 ఉన్నత పాఠశాలల్లో 603 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా, 263 మంది ఉత్తీర్ణత సాధించారు. ముగతి ఎపి మోడల్ స్కూల్‌లో చదువుతున్న గొల్ల శ్రావణి 568 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. ఇదే పాఠశాలలో డి.వర్ష 558 మార్కులు సాధించగా, బి.విశ్వనాథ్ 551 మార్కులు సాధించారు. నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగనూరు పూజకు 558 మార్కులు రాగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సున్నపు వీరేష్ 542, ముగతి ఉన్నత పాఠశాలలో జి.మహేష్ 497, కనకవీడు జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థి ఎం.మునిస్వామి 493, నందవరం కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థి బి.సరస్వతి 491, ఇబ్రహీంపురం ఉన్నత పాఠశాలలో డి.రజాక్ 474 మార్కులు సాధించి పాఠశాల టాపర్లుగా నిలిచారు. మండల టాపర్‌గా నిలిచిన గొల్ల శ్రావణికి ఎంఇఒలు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్, పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సోమవారం అభినందనలు తెలిపారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

భారత్ గ్యాస్ ఏజెన్సీ యజమానికి తండ్రి వియోగం

ప్రజాశక్తి - ఆదోని : ఆదోనిలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ యజమాని మల్లికార్జునరెడ్డి తండ్రి నరసింహారెడ్డి సోమవారం మృతి చెందారు. టిడిపి ఆదోని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు నరసింహారెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి మల్లికార్జున రెడ్డికి ధైర్యంగా ఉండాలని సూచించారు. నాయకులు బుద్ధా రెడ్డి, రంగన్న, చిన్న గోనెహాల్ గోపాల్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, గోనబావి గోపాల్ ఉన్నారు.

నివాళులర్పిస్తున్న మీనాక్షి నాయుడు

అధిక మార్కులు సాధించిన విద్యార్థులతో చైతన్య అధ్యాపకులు

'పది'లో 'శ్రీచైతన్య' ప్రభంజనం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు : పదో తరగతి ఫలితాల్లో ఎమ్మిగనూరు బ్రాంచి శ్రీచైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల విద్యార్థులు కె.సంతోష్ 590, కె.తరుణ్ 590, ఎం.శ్రీనిక 589 మార్కులు సాధించారు. పాఠశాల నుంచి 56 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 33 మంది విద్యార్థులకు 500 మార్కులకు పైగా సాధించడంతో ఎజిఎం సురేష్, ఆర్ఐ రంగారెడ్డి అభినందనలు తెలిపారు. బోధన సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ పి.మాధవి. విపి.మోయినిద్దీన్, డీన్ సోమగోపాల్ అభినందనలు తెలిపారు.

బీఎస్పీ అభ్యర్థి రాఘవేంద్ర నామినేషన్

నామినేషన్ పత్రాలను అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కపిటి రాఘవేంద్ర వాల్మీకి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఆయనతోపాటు బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎర్రన్న, ఎమ్మిగనూరు అసెంబ్లీ అధ్యక్షులు ఎ.నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎద్దుల నాగేష్, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎ.బంగారప్ప హాజరయ్యారు. ముందుగా వాల్మీకి సర్కిల్‌లో వాల్మీకి మహర్షి విగ్రహానికి, అంబేద్కర్ సర్కిల్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాఘవేంద్ర వాల్మీకితో పాటు ఎర్రన్న, ఎద్దుల నాగేష్, నాగరాజు, బంగారప్పలు కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శి యాకోబు, ప్రసాద్, మహిళా సంఘం నాయకులు పద్మావతి, ఎర్రక్క, బీఎస్పీ కార్యకర్తలు నాగరాజు, పవన్, మధు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధే వైసిపి అజెండా

- బుట్టా ప్రతుల్

ప్రజాశక్తి- గోనెగండ్ల

రాష్ట్రంలోని పేదలు, రైతుల సంక్షేమాభివృద్ధే వైసిపి అజెండా అని వైసిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తనయుడు, వైసిపి యువ నాయకులు బుట్టా ప్రతుల్ తెలిపారు. సోమవారం గోనెగండ్లలో వైసిపి ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పలు వీధుల్లో స్థానిక వైసిపి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. అభివృద్ధి కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా బుట్టా రేణుకను, ఎంపీగా బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. వైసిపి యూత్ నాయకులు బందే నవాజ్, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ మన్సూర్, మండల కన్వీనర్ దొరబాబు నాయుడు, నాయకులు భాస్కర్ రెడ్డి, మురళీ నాయుడు, గోవిందు, పద్మనాభం, చికెన్ రాజా పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా ప్రతుల్

నామినేషన్‌కు కదిలిన ఎర్రదండు

గుర్రంపైనామినేషన్‌వేయడానికి వెళ్తున్న గౌస్‌దేశాంయ

ప్రదర్శనకు అగ్రభాగాన రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, రాంభూపాల్

క్రిష్ణానగర్ బ్రిడ్జివద్ద ప్రదర్శన

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న గఫూర్, గౌస్‌దేవాయి, జగన్నాథం,

ఎర్రజెండాపట్టిన చిన్నారితో గౌస్‌దేవాయ్, నాయకులు

పది ఫలితాల్లో కేశవరెడ్డి ప్రభంజనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పదవ తరగతి ఫలితాలలో 'కేశవరెడ్డి' పాఠశాలల ఐఐటి, మెడిసిన్ ఫౌండేషన్ విద్యార్థులు మరొకసారి 'విజయభేరి'ని మోగించాయి. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.కేశవరెడ్డి మాట్లాడుతూ గతంలో ఐఐటి. మెడిసిన్ ఫౌండేషన్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించి, విద్యా వ్యవస్థలో నూతన మార్పుకు తమ పాఠశాలలే నాంధి పలికుతూ...... ఇప్పటికీ దానిని తామే నిలబెట్టుకుంటున్నామన్నారు. ఆ క్రమంలోనే ఈ సంవత్సరం ఎస్ఎస్‌సి ఫలితాలలో వరుసగా ఎస్. సాయి స్వతేజ్ (597), ఎస్. ప్రశాంత్ (596) , కె. భావన (596), ఎస్.రజియా సుల్తానా (596), ఎస్. జయాన్(595) , ఎన్. రోషిని (594) , పి. సుగంధిని రెడ్డి (593) , జి. రోహిణి , (593) , ఎ. జీవన శ్రీ (593) , ఎం. భార్గవి (592), బి.శ్రీ లాస్య ,(590)" 1నుండి 10" "స్టేట్" బెస్ట్ ర్యాంకులు సాధించి మరొకసారి తమ పాఠశాలలకు తిరుగు లేదని, తమ స్థానాన్ని తామే కైవసం చేసుకున్నామన్నారు. ప్రతిభ కలిగిన ఉపాధ్యాయుల శిక్షణలో నిరంతరం విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి తగిన సలహాలు, సూచనలు అందిస్తూ వారి సర్వతో ముఖాభివద్ధికి తోడ్పడడం వల్లే ఇలాంటి అత్యుత్తమ మార్కులు తమ విద్యార్థులు సాధించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. వారి తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో సఫలీకృతుల మయ్యమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపిలోకి వైసిపి నాయకులు

ప్రజాశక్తి-తుగ్గలి

మండలం పరిధిలోనే రాంపల్లి, హుసేనాపురం, అమీనాబాద్ గ్రామాల నుండి పలువురు వైసిపి నాయకులు సోమవారం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కెఇ. శ్యాంబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు తెలిపారు. రాంపల్లి గ్రామానికి చెందిన సతీష్, అమీనాబాద్ గ్రామానికి చెందిన సోమశేఖర్ హుస్సేనపురం ఇల్లి కాశీంతో పాటు మరి కొంతమంది వైసిపి నుండి టిడిపి పార్టీలో చేరినట్లు తిరుపాల్ నాయుడు తెలిపారు.

గ్రామాలలోనే పనులు కల్పిస్తాం

ఎంపిడిఒ విజయలక్ష్మి

ప్రజాశక్తి -తుగ్గలి

గ్రామాలలోనే కూలీలకు ఉపాధి పనులు కల్పిస్తామని, ఎవరు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళవద్దని ఎంపిడిఒ విజయలక్ష్మి అన్నారు. సోమవారం రామలింగాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. అనంతరం కూలీలతో ఏర్పాటుచేసిన సమావేశంలో కూలీలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గ్రామాల లో ఉపాధి హామీ పనులకు కూలీలు వెళితే ప్రతిరోజు రూ 300 వేతనం వస్తుందని ఆమె తెలిపారు. ప్రతి జాబు కార్డు ఉన్న కుటుంబానికి వంద రోజులు పనులు కల్పిస్తామని తెలిపారు. ప్రస్తుతం వేసే ఉన్నందున త్వరగా కూలీలు పనుల కు వెళ్లి సిబ్బంది సూచించిన మేరకు పనులు చేసి వెళ్లాలని ఆమె తెలిపారు. ఉపాధి సిబ్బంది కూలీల హాజరు శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిడి పక్కీరప్ప, ఎపిఒ రామకృష్ణ ,జూనియర్ ఇంజనీర్ ప్రదీప్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

పదిలో వెల్దుర్తి 47.90 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి- వెల్దుర్తి

వెల్దుర్తికి చెందిన బాలికల జడ్‌పిహెచ్ హై స్కూల్ విద్యార్థిని 583 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. విద్యార్థిని తల్లిదండ్రులు స్కూల్ ప్రిన్సిపల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రెండవ స్థానంలో జ్యోతిరావు పూలే హాస్టల్ విద్యార్థిని చైతన్య 578 మార్కులు సాధించింది. వెల్దుర్తి మండలం పదవ తరగతి ఫలితాల్లో మండలంలో 47.90 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో వెల్దుర్తి మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే విద్యార్థులు అత్యధిక శాతం 88.99 శాతం సామర్లకోట రామళ్లకోట, స్కూల్ అత్యల్పంగా 5.75 శాతం ఉత్తీర్ణత సాధించారు.

ఎస్ఎస్‌సి ఫలితాల్లో 'శ్రీ చైతన్య' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కర్నూలు జిల్లా శ్రీ చైతన్య విద్యా సంస్థల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని ఆ విద్యా సంస్థల ఉమ్మడి జిల్లా ఎజిఎం సురేష్ తెలిపారు. సోమవారం శ్రీ చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మొత్తం 600 మార్కులకు గాను కర్నూలు జిల్లాలో అత్యధిక మార్కులు 596 ముగ్గురు విద్యార్థులు, 595 మార్కులు ఇద్దరు, 594 మార్కులు తొమ్మిది మంది, 593 మార్కులు ఐదుగురు, 592 మార్కులు ఇద్దరు, 591 మార్కులు నలుగురు, 590 మార్కులు తొమ్మిది మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. 590 పైన మార్కులు 34 మంది, 580 పైన మార్కులు 92 మంది, 570 పైన మార్కులు 173 మంది, 550 పైన 324 మంది మార్కులు సాధించారని చెప్పారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించడానికి కారణం ఉత్తమ క్రమ శిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేటట్లు పాఠాలు బోధించడమేనని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కృషి చేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 596 మార్కులు సాధించిన విద్యార్థిని వాసవి ప్రియను ఎజిఎం సురేష్, ఆర్.రామాంజనేయులు, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ మంజుల అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గన్నారు.

ఎజిఎం సురేష్‌తో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు

నంద్యాల శ్రీచైతన్యలో

మొత్తం 600 మార్కులకు 596 ఒకరు, 594 ఒకరు, 593 ఇద్దరు, 592ఇద్దరు, 591 ఆరుగురు, 590 ఒకరు మార్కులు సాధించారు. 590 పైన మార్కులు 13 మంది. 580 పైన మార్కులు 63 , 570 పైన మార్కులు 114 మంది సాధించారని, 550 పైన మార్కులు 237 మంది సాధించారని తెలిపారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించుటకు కారణం ఉత్తమ క్రమ శిక్షణతో పాటు మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను రూపొందించి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేటట్లు పాఠాలు బోధించడమేనని చెప్పారు.

భారీ ర్యాలీతో మంత్రి బుగ్గన నామినేషన్

'కోట్ల'ఆత్మ క్షోభించేలా టిడిపి అభ్యర్థి సూర్యప్రకాశ్ రెడ్డి పనులు-బహిరంగ సభలో ఆర్థిక మంత్రి బుగ్గన

ప్రజాశక్తి-డోన్/నంద్యాల కలెక్టరేట్

ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, చేపట్టిన నామినేషన్ ర్యాలీ ఎన్నికల అనంతర విజయోత్సవ ర్యాలీని తలపించింది. వేలాది మంది ప్రజలు తరలివచ్చి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌ను రోడ్డు పొడవునా మనసారా చిరునవ్వులతో ఆశీర్వదించారు. డోన్ ఆర్‌డిఒ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన అనంతరం మంత్రి స్వగృహం నుంచి పూలవర్షంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వైసిపి శ్రేణులు కండువాలు, టోపీలు ధరించి పార్టీ జెండాలను సూచించే బెలూన్లను పట్టుకుని మంత్రి వాహనం వెంట నడుస్తూ మంత్రి బుగ్గనను నడిపించారు. నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూలు చిన్నారులు సైతం మంత్రికి అభివాదం చేశారు. జై జగన్..జై బుగ్గన నినాదాలతో పాత బస్టాండ్ సర్కిల్ మార్మోగింది. ఇందిరా నగర్‌లో దుకాణాలు, హోటళ్ల వ్యాపారులు, అపార్టుమెంటుల్లో కుటుంబాలు మంత్రి బుగ్గనకు చేతులెత్తి దండం పెడుతూ తమ మద్దతు తెలిపారు. మళ్లీ గెలిచేది రాజారెడ్డే..వచ్చేది జగన్ ప్రభుత్వమే అంటూ నినాదాలు చేశారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు సైతం మంత్రి నామినేషన్ ర్యాలీకి మండుటెండను సైతం లెక్కచేయకుండా పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రత్యేక డ్రోన్ సాయంతో పూలవర్షం కురిపించడంతో పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంగా ముందుకు కదిలారు. మంత్రి బుగ్గన కోసం వచ్చిన అభిమానులతో ఇంటిగ్రేటెడ్ వెజిటెబుల్ మార్కెట్ నిండిపోయింది. పార్టీ రంగులతో తయారు చేసిన బెలూన్లను పార్టీ నాయకులు గాల్లోకి వదిలారు. రంగురంగుల పేపర్లు, పువ్వులను ఆకాశం నుంచి కురిపిస్తూ మంత్రిబుగ్గన కోసం ఏర్పాటు చేసిన డ్రోన్‌తో గాంధీ సర్కిల్‌లో సందడి వాతావరణం నెలకొంది.

ఆర్‌డిఒ కార్యాలయంలో నామినేషన్ వేసిన అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో టిడిపి అధినేత చంద్రబాబుపై మండిపడ్డారు. డోన్‌లో టిడిపి అభ్యర్థిని ప్రకటించి రెండు సార్లు మాట తప్పి మరొకరికి అవకాశమిచ్చిన చంద్రబాబు ఏ విధంగా గ్యారంటీ, దేనికి షూరిటీయో చెప్పాలని మంత్రి బుగ్గన వెల్లడించారు. మూడు నాలుగు దశాబ్దాల నుంచి గత ప్రభుత్వాలు పట్టించుకోని గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా మా ప్రభుత్వం 3 టిఎంసిల ప్రత్యేకంగా కేటాయింపులు చేసిందన్నారు. 4,5 టీఎంసీల సామర్థ్యాన్ని పెంచినట్లు స్పష్టం చేశారు. కోడుమూరు మండలానికి కూడా మా ప్రభుత్వమే నీరిచ్చిందని మంత్రి వెల్లడించారు. కంబగిరి, గుండాల, మద్దిలేటి స్వామి ఆలయాభివృద్ధి చూసి మాట్లాడాలని వినయంగా కోరుతున్నట్లు చెప్పారు. జగన్నాథ గట్టుమీద ఎస్టీబీసీ కళాశాల ఏర్పాటు చేశామన్నారు. న్యాయ విశ్వవిద్యాలయం నిర్మిస్తున్నామన్నారు. కోవిడ్ వలన కావాల్సినంత న్యాయం కార్యకర్తలకు జరగలేదు..మరోసారి మన ప్రభుత్వంలో కార్యకర్తలను రాజును చేస్తామన్నారు. వివేకం కలిగిన డోన్ ప్రజలు..రాష్ట్ర చరిత్రలో ఊహించని మెజారిటీతో గెలిపిస్తారని నమ్ముతున్నానంటూ మంత్రి బుగ్గన తన ప్రసంగాన్ని ముగించారు. మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, బేతంచెర్ల, డోన్ మున్సిపల్ ఛైర్మన్లు చలంరెడ్డి, సప్తశైల రాజేష్, ఎంపిపి రేగటి రాజశేఖర్ రెడ్డి, మద్దిలేటి స్వామి ఆలయ ఛైర్మన్ రామచంద్రుడు, బేతంచెర్ల వైసిపి నాయకులు బాబుల్ రెడ్డి, డోన్ వైసిపి నేత మల్లెంపల్లి రామచంద్రుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులు అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డోన్ బహిరంగసభలో ప్రజలకు మొక్కుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి